# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**సోమవారం, ఫిబ్రవరి 28, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- II_ సంబరు -- 1**

**శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 9**

## MONDAY, THE 28th FEBRUARY, 2011

**13 L.A. VII SESSION, VOL—II No. - 1**

***9 - Phalgun, 1932 - S.E.***

#


శాసనసభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**
**(7వ సమావేశం : ఏడవ రోజు)**

**సోమవారం, ఫిబ్రవరి 28, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. సభా సమక్షంలో ఉంచిన పత్రం
4. ప్రకటన
మహిళా కామన్ వెల్త్ దినోత్సవాల సందర్భంగా మహిళా సభ్యుల సమావేశం గురించి
5. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

---------

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం
### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.DEPUTY SPEAKER: - Let us begin the week with the fresh day. I am in receipt of Adjournments Motions.

(ఈ దశలో కొందరు చెందిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి ... సోనియాగాంధీ అభీష్టం మేరకు వెంటనే పార్లమెంటులో బిల్లు పెట్టాలి... అని రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను ప్రదర్శిస్తూ జై తెలంగాణా, జైజై తెలంగాణా అంటూ నినాదాలు చేశారు. )

Adjournment Motion given notice of by Sri Gali Muddukrishnama Naidu Garu and others regarding the alleged diversion of funds to a private firm by misuse of Government Authority from 2005 is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding the need to provide loans to the Rural poor through Nationalized Banks and closing down the Micro Finance Companies is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to initiate steps for formation of Separate State of Telangana is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the violation of rights of Members and misuse of Public money due to Non conduction of Assembly Proceedings is disallowed.

All the Adjournment Motions are disallowed. Let us move to the Question Hour.

(ఈ దశలో కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు జై తెలంగాణా అంటూ గట్టిగా పదేపదే నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ... పార్లమెంటులో తెలంగాణా బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి అని రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శించారు.)

ఈ రోజు సభ సజావుగా జరుగుతుందనే ఆశతో వచ్చాను. దయచేసి అందరూ సహకరించండి. Please, co-operate. Please go back. Yes, Minister for Legislative Affairs...

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖామంత్రి): అధ్యక్షా, 17 వ తారీఖున అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచీ చాలా మంది శాసనసభ్యులు ప్రశ్నల రూపంలో తమ ప్రాంతాలకు

సంబంధించిన, తమ నియోజకవర్గాలకు సంబంధించిన అంశాలపై , రాష్ట్ర వ్యాప్తంగా వున్న సమస్యలపై చర్చించుకుందామని ప్రతిరోజూ సమావేశాలకు వస్తున్నారు. ఈ రోజు తెలంగాణా అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఏ విధంగా ఆ సమస్యను పరిష్కారం చేయాలని ఆలోచిస్తున్న తరుణంలో, పార్లమెంటు సమావేశాలే ఈ రోజు సజావుగా జరుగుతుంటే, వాటిని దృష్టిలో పెట్టుకుని గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. ప్రజాసమస్యలను పరిష్కారం చేయడానికి వారిచ్చే మంచి సూచనలు, సలహాలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది, ఏవైతే సమస్యలున్నాయో వాటిని అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నామని ముందుకు వస్తున్న ప్రభుత్వ అప్పీల్‌ను కూడా ఈరోజు కాదంటున్నారు. గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను, ప్రతిపక్షాలకు చెందిన నాయకులను, ఫ్లోర్ లీడర్స్ అందరినీ కోరుతున్నాను. మా బాధ్యత ఎంత వుందో మీ బాధ్యత కూడా అంతే వుంది. ఈ సమస్య పరిష్కార విషయంలో మీ సహకారాన్ని పదేపదే కోరుతున్నప్పటికీ ఈ రోజు మీరు ముందుకు రావడం లేదు. యన్‌డిఏ ప్రభుత్వ హయాంలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును ఎవరు వద్దన్నారో మొన్ననే యల్.కె.అద్వానీ గారు చెప్పారు, తెలుగుదేశం పార్టీ వాళ్లు వద్దన్నారని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ వాళ్లు అడగాలని కోరుతున్నాను. అలాంటి సందర్భంలో వారికి మమ్ములను అడిగే నైతిక హక్కు లేదు. కానీ నేను ఈ రోజు దాని లోతుల్లోకి పోవడం లేదు. నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను, సభను సజావుగా నడుపుకోవడానికి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా ... పోడియం దగ్గర వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు – We want Telanagana అని పదేపదే గట్టిగా నినాదాలు చేశారు. )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీ నిరసన అక్కడికి వెళ్లి తెలపండి, మీ సీట్లకు వెళ్లి ప్రొటెస్ట్ చేయండి. Please, protest from there. It is not proper.

(పార్లమెంటులో తెలంగాణా బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి, జై తెలంగాణా జై జై తెలంగాణా అంటూ తెలంగాణా టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.)

(సిపిఐ పార్టీ సభ్యులు శ్రీ జి. మల్లేష్ తదితరులు కూడా తమ తమ సీట్లలో నిలబడి.. తెలంగాణాపై పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలి.. అని రాసి వున్న పేపర్ బ్యానర్లను ప్రదర్శించారు.)

I request all the Members, please go back to your seats. సభను సజావుగా జరుపుకుందాం . We can debate this issue on the floor of the House. ఎన్ని సందర్భాలలో చెప్పినా మీరు దీన్ని గురించి డిబేట్ చేయడం లేదు. Please, go back to your seats.

( On the advice of Hon'ble Dy.Speaker, TDP Members went back and resumed their seats.)

మల్లేష్ గారూ, దయచేసి కూర్చోండి. I request all the Members to go back to your seats. Now, the Hon'ble Leader of Opposition speaks.

(On the advice of Hon'ble Dy.Speaker, Congress Members who have been in the Well, went back and resumed their seats.)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, Legislative Affairs Minister గారు చెప్పిన దాన్ని నేను ఖండిస్తున్నాను. ఎందుకంటే సమైక్యంగా వుండాలనే ఉద్దేశంతో 2004లో తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం . అదే మాదిరిగా అద్వానీ గారు హైదరాబాదుకు వచ్చినపుడు – హైదరాబాదు తెలంగాణాలోనే వుంది, రాష్ట్ర రాజధాని వున్న చోట ఎక్కడా కూడా దేశంలో మేము రాష్ట్రాలను ఏర్పాటు చేయలేదని ఆ రోజు చెప్పి, మళ్లీ ఈ రోజు తెలంగాణా కావాలని ఆయన మాట్లాడుతున్నారు. అంటే ఆ రోజు అధికారం కోసం ఒక మాట మాట్లాడారు, ఈ రోజు మేము ఆయనతో అలయన్స్‌లో లేము కాబట్టి ఇంకొక రకంగా మాట్లాడుతున్నారు . ఇది రాజకీయం .

(ఈ సందర్భంగా – ట్రెజరీ బెంచెస్ నుండి ఎవరో ... మీలాగ .. అని అన్నారు. )

మీలాగా కాదయ్యా, మీ చేతకాని తనం వల్ల ఇవన్నీ వస్తున్నాయి. ఈ సమస్య చాలా సున్నితమైన సమస్య, తెలంగాణాలో గానీ, సమైక్యాంధ్రలో గానీ దీనికి సంబంధించి ప్రజల మనోభావాలున్నాయి. శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చారు, అందుకే నేను చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. మీ ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడారు. కేంద్రం సత్వరమే నిర్ణయం తీసుకుని, శ్రీకృష్ణ కమిటీ రిపోర్టుపై యాక్షన్ తీసుకుని ఈ అనిశ్చిత పరిస్థితిని అధిగమించే బాధ్యత కేంద్రంపై వుంది. తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నేను చాలా స్పష్టంగా డెసిషన్ తీసుకున్నాను. ఈ విషయంపై అన్ని ప్రాంతాలలో ప్రజల మనోభావాలున్నాయి, అన్ని రాజకీయ పార్టీలలో కూడా వచ్చింది. దాని కోసం మంత్రి గారు వక్రీకరించి మాట్లాడడం దురదృష్టకరం, దాన్ని మేము తీవ్రంగా గర్హిస్తున్నాం, ఖండిస్తున్నాం .

MR.DEPUTY SEPAKER: We are only trying to make the House to come into order. The Government had made an appeal to bring the House into order.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులంటే మాకు గౌరవం . గౌరవ సీనియర్ శాసనసభ్యులకు నేను అప్పీల్ చేస్తున్న సమయంలో వారు మాట్లాడిన దానిపై స్పందించవలసిన బాధ్యత నాకుంది. ఈ రోజు మేము అన్నది కాదు అది . యల్.కె. అద్వానీగారు జాతీయ నాయకులు . వారు అధికారంలో ఉన్నపుడు మాట్లాడిన మాటలే చెబుతున్నాం .

ఉ.9.10

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి చెందిన యుపిఎ ప్రభుత్వం బాధ్యతాయుతంగా కమిటీని వేయడం జరిగింది. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను ఆదరించే విధంగా కమిటీ వేశారు. కమిటీ రిపోర్టు పరిశీలనలో ఉంది. దాని విషయంలో అందరూ సహకరించాలని కోరుతున్నాము. ఈ విషయం సభ దృష్టికి తెస్తున్నాము. హౌస్ సజావుగా జరిగేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఈ రోజు నేను కాని, మీరు కాని ...........

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు శ్రీ డి. శ్రీధర్‌బాబు సీటు వద్దకు వెళ్లి వాగ్వివాదం చేయసాగేరు.)

లేదు, లేదు అధ్యక్షా.............

MR.DEPUTY SPEAKER: What is this?

శ్రీ డి. శ్రీధర్‌బాబుః ఇది మనందరం కలిసి అప్పీల్ చేయవలసి ఉంది. ఇది మంచి పద్ధతి కాదు. మీరు సీనియర్ శాసన సభ్యులు. ఇలా చేయకూడదు. మేము కూడా అపోజిషన్‌లో కూర్చున్నాము.

(అప్పటికే శ్రీ డి. శ్రీధర్‌బాబు సీటు వద్దకు వెళ్లిన తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు వాగ్వి వాదం కొనసాగించారు.)

మేము ఎప్పుడూ ఇలా చేయలేదు. ఈ విధంగా ఇక్కడికి వచ్చి ఇలా చేయలేదు. సభా సాంప్రదాయాలను గౌరవించే విధంగా అందరూ ప్రవర్తించాలి .

(ఈ దశలో శ్రీ మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందా అని అడిగారు. )

జూనియర్ శాసనసభ్యులు ఉంటే వారు సరైన విధానంలో నడుచుకునే విధంగా సీనియర్ శాసన సభ్యులు ప్రయత్నం చేయాలి. ఈ విధంగా సభా గౌరవాన్ని అగౌరవపరిచే విధంగా ఎవరూ చేయకూడదు. మా సభ్యులైనా, ఇతర సభ్యులైనా ఇలా చేస్తే ఖండించవలసిన అవసరం ఉంది.

MR.DEPUTY SPEAKER: The House is adjourned for 15 minutes.

**(The House then adjourned for 15 Minutes at 9.12 a.m.)**

ఉ.10.40

(The House was re-assembled at 10-42 a.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

( కొందరు తెలుగుదేశం సభ్యులు "పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు తక్షణమే ప్రవేశపెట్టాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబూని స్పీకర్ పోడియం వద్దకు వచ్చి "పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలి","శాసనసభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి" అని ప్లకార్డులను చూపుతూ సభ్యులు "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని సభకు అంతరాయం కలిగిస్తూ నినాదాలు చేయసాగారు. '' తెలంగాణా ఏర్పాటుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలి'' అన్న ప్లకార్డును చూపుతూ సభ్యులు శ్రీ జి. మల్లేష్ తమ స్థానంలో నిలబడి సభకు అంతరాయం కలిగించారు. )

MR. DEPUTY SPEAKER: All the questions are postponed.

## సభా సమక్షంలో ఉంచిన పత్రం

Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

A copy of the 29th Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2007-2008 as required under Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రకటన

## మహిళా కామన్‌వెల్త్ దినోత్సవాల సందర్భంగా మహిళా శాసన సభ్యుల సమావేశం గురించి

MR. DEPUTY SPEAKER : I have to announce to the House that a meeting of the lady Members is convened to-day at 11-30 a.m. in the Committee Hall No.1 in connection with the organizing the Women's Commonwealth Day Celebrations, the theme of which is the "women are the agents of change." The lady Members and the Hon'ble lady Ministers are requested to participate in the meeting.

MR.DEPUTY SPEAKER: Please go back to your seats. It is not proper. I request the Members, please go back to your seats. It is not correct.

(Interruptions)

దయచేసి మీ రందరూ పోడియంలోకి రాకుండా మీ మీ స్థానాలలో నిలబడి నిరశనను తెలియజేయండి. దయచేసి మీ స్థానాలలోకి వెళ్లండి. ప్లీజ్ అక్కడ నుండి మీరు నిరశనను తెలియజేయవచ్చు.

Please go back to your seats and protest if you want.

(Interruptions)

Now the House is adjourned for half-an-hour.

(At 10-47 a.m. the House adjourned for thirty minutes.

మ.12.10

(THE HOUSE RE-ASSEMBLED AT 12-17 P.M. WITH HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకువస్తూ "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: Dr.Janardan Reddy garu, You are coming very fast. Take time.

("పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టాలి" అని తెదేపా సభ్యులు స్పీకర్ పోడియంవద్దనే నిలబడి సభకు అంతరాయం కల్గిస్తూ నినాదాలు చేయసాగారు)

ఒక్క నిమిషం వినండి. మీరు మీ మీ స్థానాల్లో నిలబడి తెలిపితే ప్రజలకు కూడా తెలుస్తుంది. I will give an opportunity.

(అంతరాయం)

("పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టాలి" అని తెదేపా సభ్యులు స్పీకర్ పోడియంవద్దనే నిలబడి సభకు అంతరాయం కల్గిస్తూ నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

మ.12.20

(స్పీకర్ పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు "జై తెలంగాణా", "పార్లమెంటులో తెలంగాణా బిల్లు వెంటనే ప్రవేశ పెట్టాలి" అని నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

MR.DEPUTY SPEAKER: Please go back to your seats.

(పోడియం వద్దనున్న సభ్యుల నినాదాలు కొనసాగింపు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు నమస్కరించి నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. మనమంతా ప్రజల చేత గెలవబడి ఇక్కడకు వచ్చి వాళ్ల సమస్యల మీద మాట్లాడటం కోసం వచ్చాం. మీరు చెప్పే తెలంగాణా అంశం మీద కూడా మాట్లాడటానికి అవకాశం ఉంది. మైకు తీసుకోండి. మీ

స్థానాల వద్దకు వెళ్లి చెప్పండి. వాళ్లు మాట్లాడటానికి అవకాశం ఉండి మాట్లాడకుండా సభను అడ్డుకోవడం, అమర్యాదగా స్పీకర్ గారిని అడ్డుకోవడం ఇంత కంటే అమానుషం ఇంకొకటి ఉండదు. ఇప్పటికే టి.వి.ఛానళ్లలో, పేపర్లలో చాలా అడ్డగోలుగా మన గురించి రాస్తున్నారు. శాసన సభ్యులుగా గెలిచి లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతూ మీరు సభలో చేస్తున్నదేమిటి అని ప్రజలు నిన్న నేను నియోజక వర్గానికి వెళితే అడుగుతున్నారు. దయచేసి సమస్య గురించి మేము వ్యతిరేకించడం లేదు. మీరు మైకు తీసుకొని మాట్లాడండి. సమస్య గురించి మాట్లాడండి. అవసరమైన సజెషన్స్ చేయండి. మంత్రి దానం నాగేందర్ గారు కూడా ఒక సజెషన్ చేస్తారట.

MR.DEPUTY SPEAKER: You have made an appeal and that is enough. I am appealing to all the Members దయచేసి సహకరించండి.

("జై తెలంగాణా" నినాదాల కొనసాగింపు)

సభను జరుపుకుందాం. సభా సమయాన్ని ఉపయోగించుకుని మీరందరూ మాట్లాడండి. ప్రభుత్వానికి మీ అభిప్రాయాలు, మీ సూచనలు చేయండి. పార్లమెంటు జరుగుతున్నప్పుడు మన అసెంబ్లీ ఎందుకు జరుపుకోలేకపోతున్నాం? ఇలాగైతే ఎట్లండీ? Let us run the House first.

(అంతరాయం)

Do you want to watch the Union Budget?

("పార్లమెంటులో తెలంగాణా బిల్లు వెంటనే ప్రవేశ పెట్టాలి" అని పోడియం వద్దనున్న సభ్యులు నినాదాలు చేయసాగారు)

చాలా మంది సభ్యులు బాధ పడుతున్నారు. సభను జరుపుకోవాలి, మాట్లాడుకోవాలి, చర్చించుకోవాలి అని ఇందాక మహిళా సభ్యులు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు.

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల్) : అధ్యక్షా, పోడియం వద్ద ఉన్న సభ్యులను సీట్లలోకి వెళ్లమనండి. తెలంగాణా అంశంపైన చర్చించుకుందాం. వాళ్ల అధ్యక్షుణ్ణి సభ లోపలకు రమ్మనమనండి. మీ ద్వారా కోరుతున్నాను ప్రధాన ప్రతిపక్ష నాయకుణ్ణి సభ లోపలకు రమ్మనమనండి. తెలంగాణా అంశం పైన చర్చించుకుందాం. సభను నడవనీయమని చెప్పండి.

(పోడియం వద్ద ఉన్న టిడిపి సభ్యులు నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం కొనసాగించసాగారు)

MR.DEPUTY SPEAKER: I request all the Members to kindly go back to their respective seats. Please cooperate.

(అంతరాయం)

The House is adjourned to meet again tomorrow at 9 a.m.

**(The House then adjourned at 12.25 pm to meet again at 9.00 AM on Tuesday, the 01st of March 2011)**